పైగామ్ ఎ హిదాయత్

సంపుటి: 4 సంచిక: 10 అక్టోబర్ 2016 వెల: 20/-

పర్యవేక్షకులు

మౌలానా ముహమ్మద్ అబ్దుల్ ఖవీ

సంపాదకులు

ముహమ్మద్ ఉమర్ ఫారూఖ్

మీ సలహాలు, సందేహాలు, ఫిర్యాదుల కొరకు సంప్రదించండి

Editor, Paigham e Hidayath,
17-1-391/2/79/A,
Khaja Bagh Colony,
Saidabad, Hyderabad - 500059.
Phone: 9030557865

సంవత్సరపు చందా 200/-

చందా మా బ్యాంక్ అకౌంట్‌లో డిపాజిట్ చేసినవారు లేదా మనీ ఆర్డరు చేసిన వారు మాకు ఫోన్ చేసి తెలుపగలరు.

బ్యాంక్ ఎకౌంట్ వివరాలు

Ac. no:035210011034204
MOHD ABDUL QAVI,
ANDHRA BANK,
MALAKPET BRANCH
IFSC Code: ANDB0000352

విషయ సూచిక:

ఫెహ్‌రిస్తే మజామీన్:

ఖుర్‌ఆన్ సందేశం:

సూరే హుజ్‌రాత్ 5

హదీస్ సందేశం:

అల్లాహ్ కోసం ఆగ్రహాన్ని దిగమింగడం 7

సీరతున్నబీ

హజ్జతుల్ వదా 10

వనితావని:

హజ్రత్ ఫాతిమా (ర.జి) 13

నియమ నిబంధనలు

యే సందర్భాలలో వజూ అనివార్యము? 15

ప్రత్యేక వ్యాసాలు

ముహర్రముల్ హరామ్ 20

ముహర్రంలో వింత సంతాపం 22

హజ్రత్ హుసైన్ రజియల్లాహు అన్‌హు 24

దర్సే ఖుర్‌ఆన్:

సూరే హుజ్‌రాత్ 27

దర్సే హదీస్:

అల్లాహ్ కేలియే గుస్సేకో పీజానే కీ ఫజీలత్ ఔర్ ఉస్కా సిలా 29

దర్సే సీరత్:

హజ్జతుల్ వదా 32

గోషె ఎ ఖవాతీన్:

హజ్రత్ ఫాతిమా (ర.జి) 35

మస్లే మసాయిల్

వజూ కిన్ హాలాత్ మే ఫర్జ్ హై? 37

ఖుసూసీ మజ్మూన్

ముసల్మాన్, ముస్లిం పర్సనల్ లా ఔర్ కామన్ సివిల్ కోడ్ 42

చరితార్థులు:

మౌల్వీ అహ్మదుల్లాహ్ షాహ్ ఫైజాబాదీ 50

పత్రికలో రచయితలు వ్యక్తం చేసే అభిప్రాయాలు వారి స్వంతం. వారితో పత్రిక యాజమాన్యం, సంపాదకుడు ఏకీభవించవలసిన అవసరం లేదు.

ఖుర్‌ఆన్ సందేశం

సూరే హుజ్‌రాత్

بسم الله الرحمن الرحيم

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమ్

అనంత కరుణామయుడు అపార కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో

మూడు నెలల క్రితం మనం సూరే హుజ్‌రాత్ యొక్క తఫ్‌సీర్‌ను మొదలు పెట్టాము. 18 వచనముగల ఈ సూరాలో రెండు ప్రధాన అంశాలు చర్చించబడ్డాయని ఆరంభములోనే ఈ సూరా యొక్క సంక్షిప్త పరిచయములో మేము పేరుకొన్నాము. ఆ రెండు ప్రధాన అంశాలు ఏమిటంటే 1. దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి స్థానాన్ని గుర్తించడం, వారికి ఇబ్బంది కలిగించే మాటలు, చేష్టలకు దూరంగా ఉండడం, 2. ఒక సమాజంలో నివసించేటప్పుడు మన వల్ల మన కుటుంబీకులకు గాని, మన సహచరులకు గాని ఇబ్బంది కలిగించే కార్యలకు దూరంగా ఉండడం.

మొత్తంగా చూస్తే ఈ సూరాలో మన వల్ల సమాజంలో ఎవ్వరికీ ఎటువంటి ఇబ్బంది కలుగకుండా, మన సమాజమంతా పచ్చగా ఉండాలంటే మనము అవలంభించాల్సిన సూత్రాలను బోధించడానికే ఈ సూరా అవతరించింది.

క్రిందటి సంచికలో ఎవరు పడితే వాడి మాట విని నిర్ణయాలు తీసుకుంటే ఎలాంటి పరిణామాలుంటాయో చూపిస్తూ, ఏ వ్యక్తి అయినా ఏదైనా సమాచారము తీసుకొస్తే దాని ఆధారంగా ఏదో ఒక నిర్ణయం తీసుకునే ముందు అసలు ఆ సమాచారము నిజమా కాదా అన్నది తెలుసుకోవాలని, దీని వల్ల ఎవరికీ ఎటువంటి ఇబ్బంది ఉండదని, జరగరాని అనర్థాలు జరిగి పశ్చాత్తాపము చెందే పరిస్థితి ఏర్పడదని విశ్వాసులకు ఓ బహుమూల్య సూత్రము తెలియజేయడం జరిగింది. ఇవాల్టి సంచికలో మనం చూడబోయే వచనములోనూ ఇలాంటిదే మరో అమూల్యమైన సూత్రము తెలియజేయడం జరుగుతోంది. అదేమిటంటే

وَإِنْ طَآئِفَتَانِ مِنَ الْمُؤْمِنِيْنَ اقْتَتَلُوْا فَأَصْلِحُوْا بَيْنَهُمَا ۚ فَإِنْ بَغَتْ
إِحْدٰىهُمَا عَلَى الْأُخْرٰى فَقَاتِلُوا الَّتِيْ تَبْغِيْ حَتّٰى تَفِيْٓءَ إِلٰٓى أَمْرِ اللّٰهِ ۚ فَإِنْ فَآءَتْ
فَأَصْلِحُوْا بَيْنَهُمَا بِالْعَدْلِ وَأَقْسِطُوْا ۖ إِنَّ اللّٰهَ يُحِبُّ الْمُقْسِطِيْنَ ۝٩

వ ఇన్ తాయిఫతాని మినల్‌ముఁమినీనఁక్‌తతలు ఫ అస్‌లిహూ బైనహుమా ఫ ఇమ్ బగత్ ఇహ్‌దాహుమా అలల్ ఉఖ్‌రా ఫకాతిలుల్లతీ తబ్‌గీ హత్తా తఫీఅ ఇలా అమ్రిల్లాహి ఫ ఇన్ ఫాఅత్ ఫఅస్‌లిహూ బైనహుమా బిల్ అద్‌లి వ అఁక్‌సితూ ఇన్నల్లాహ యుహిబ్బుల్ ముఁక్‌సితీన్

ఒకవేళ విశ్వాసులలోని రెండు వర్గాల వారు పరస్పరం కలహించుకుంటే వారిద్దరి మధ్య సంధి చేయించండి. (అనగా కలహానికి దారితీసిన సమస్యను పరిష్కరించి గొడవను నియంత్రించండి). ఒకవేళ (గొడవను నియంత్రించేందుకు ప్రయత్నాలు జరిపిన తరువాత కూడా) వారిలోని ఒక వర్గము మరో వర్గముపై దౌర్జన్యానికి పాల్పడితే (అనగా వారిపై దాడికి దిగినట్లయితే, మీరంతా కలిసి) దౌర్జన్యానికి పాల్పడిన వారు, తిరిగి దైవాదేశము వైపునకు మర్లేంతవరకు వారికి వ్యతిరేకంగా పోరాడండి. తత్‌ఫలితంగా వారు (ప్రత్యర్థులపై దాడిని ఉపసంహరించుకుని దైవాదేశము వైపునకు) మరలివస్తే (వారిని అలాగే వదిలేయకుండా) వారి మధ్య న్యాయంగా సంధి చేయించండి. (అనగా ఇస్లామీయ సూత్రాల ప్రకారంగా వారి మధ్యన న్యాయబద్ధమైన తీర్పును ఇచ్చి సమస్యను పరిష్కరించండి. సమస్యకు పరిష్కారము చూపకుండా కేవలం గొడవను నియంత్రించి ఊరుకోకండి. లేకపోతే మళ్లీ అవే పరిస్థితులు ఏర్పడేందుకు అవకాశం ఉంటుంది). **మరియు** (వారిద్దరి మధ్య సంధిచేయించేటప్పుడు) నిష్పక్షపాతంగా వ్యవహరించండి (లౌకిక లాభాల దృష్ట్యా ఒక వర్గంవైపుకు మాట్లాడి మరో వర్గానికి అన్యాయం చేయకండి). నిశ్చయంగా అల్లాహ్ నిష్పక్షపాతంగా వ్యవహరించే వారిని ప్రేమిస్తాడు.

إِنَّمَا الْمُؤْمِنُونَ إِخْوَةٌ فَأَصْلِحُوا بَيْنَ أَخَوَيْكُمْ وَاتَّقُوا اللَّهَ لَعَلَّكُمْ تُرْحَمُونَ ﴿١٠﴾

ఇన్నమల్ ముఁమినూన ఇఖ్‌వతున్ ఫఅస్‌లిహూ బైన అఖవైకుమ్ వత్తకుల్లాహ లఅల్లకుమ్ తుర్‌హమూన

(విశ్వాసులకు ఈ ఆదేశము ఎందుకు ఇవ్వబడుతుందంటే) విశ్వాసులంతా (పరస్పరం) సోదరులు. కావున మీ సోదరుల మధ్య సంధి చేయించండి (తద్వారా ఈ సోదర సంబంధము ఇలాగే నిలిచి ఉంటుంది). మరియు (గుర్తుంచుకోండి ! వారి మధ్య సంధి చేయించే సమయంలో) అల్లాహ్ కు భయపడుతూ ఉండండి (నిర్భయంగా వ్యవహరిస్తూ ఏ ఒక్కరికీ అన్యాయము చేయకండి) అప్పుడే మీరు కరుణించబడతారు.

ఒక చేతి వేళ్ళు ఎలాగైతే సమానంగా ఉండవో అలాగే ఒక సమాజంలో ఉన్నప్పుడు అందరూ ఒకేలా ఉండరు. అందరి అభిప్రాయాలు, అందరి ఆలోచనలు వేరు వేరుగానే ఉంటాయి. అలాంటప్పుడు అభిప్రాయబేధాలు, అపార్థాలు వాటి మూలంగా చిన్న చిన్న గొడవలు తలెత్తడం సహజం. కాని వాటిని వెంటనే పరిష్కరించకపోవడం ఇది మరిన్ని విభేదాలకు, పెద్ద పెద్ద గొడవలకు దారితీస్తుంది. అందుకే ఇలాంటి విభేదాలు తలెత్తినప్పుడు వాటిని వెంటనే నియంత్రించడం, న్యాయధర్మాల వెలుగులో వాటికి సరైన పరిష్కారాన్ని వెతకడం ఇది విశ్వాసుల బాధ్యతగా ఇస్లాం పేర్కొంటుంది.

ఈ వచనములో ఇవ్వబడిన ఆదేశము ముందు ఆ ప్రాంతపు నాయకులు, భాధ్యతగలవారికి వర్తిస్తుంది. ఆ తరువాత సాధారణ ప్రజలకు వర్తిస్తుంది. ఇలాంటి పరిస్థితులు తలెత్తినప్పుడు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించడం బాధ్యతగలవారు, నాయకుల కర్తవ్యం. అలాగే వారికి పూర్తి సహకారము అందించడం ఇది సాధారణ ప్రజల కర్తవ్యం.

అల్లాహ్ కోసం ఆగ్రహాన్ని దిగమింగడం

హదీసు సందేశం

మూలం: మారిఫుల్ హదీస్

★ దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ ఇలా సెలవిచ్చారని హజ్రత్ అబ్దుల్లాహ్ ఇబ్నె ఉమర్ రజియల్లాహు అన్హుమా ఉల్లేఖించారు: ఒక దాసుడు అల్లాహ్ దృష్టిలో ఆగ్రహం అనే (చేదైన) గుక్క కన్నా మేలైన మరే గుక్కను మింగలేదు. ఆ దాసుడు అల్లాహ్ ప్రసన్నత కోసం దాన్ని దిగమింగడం తప్ప.

(ముస్నదే అహ్మద్)

వ్యాఖ్యానం:

"గుస్సేకు పీజానా" అన్నది ఉర్దీ జాతీయం. ఇది అరబీ భాషలో కూడా ఇలాగే ఉపయోగించ బడుతుంది. బహుశా ఇది అరబీ నుండే గ్రహించబడిందని కూడా అనుకోవచ్చు. హదీసు అర్థం ఏమిటంటే అల్లాహ్ ప్రసన్నత కోసం తాగేవీ, మింగేవీ చాలా వస్తువులు ఉంటాయి. కానీ వీటన్నిటిలో శ్రేష్ఠమైనది అల్లాహ్ ప్రసన్నత కోసం కోపాన్ని దిగమింగడమే.

ఏ అదృష్టవంతుల కోసం ఏ సుగుణ సంపన్నుల కోసమైతే స్వర్గాన్ని సిద్ధం చేసి ఉంచడం జరిగిందో పవిత్ర ఖుర్ఆన్‌లో వారి ఒక సుగుణాన్ని ఇలా వివరించడం జరిగింది. **"వల్ కాజిమీనల్ గైజ వల్ ఆఫీన అనిన్ నాస్"** కోపాన్ని దిగమింగేవారు, ఇతరుల దౌర్జన్యాన్ని ఇతరుల తప్పులను క్షమించేవారు.

★ హజ్రత్ సహల్ బిన్ మాజ్ రజియల్లాహు అన్హు తన తండ్రి హజ్రత్ మాజ్ రజియల్లాహు అన్హు గారు చెప్పిన ఈ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి ప్రవచనాన్ని ఇలా ఉల్లేఖించారు: ఎవరైతే తనకు కోపాన్ని కలిగించినా వారి పట్ల ప్రతీకారం తీర్చుకునే శక్తి సామర్థ్యాలు కలిగి ఉండి ఆ కోపాన్ని దిగమింగుకుంటాడో (కేవలం దైవ ప్రసన్నత కోసం తన కోపానికి కారణమైన వారి పట్ల ప్రతీకారం తీర్చుకోడో అతడ్ని శిక్షించడో) అలాంటి వ్యక్తిని అల్లాహ్ ప్రళయదినం నాడు సమస్త సృష్టిరాసుల ముందు ప్రవేశపెట్టి స్వర్గంలో ఉన్నటువంటి సౌందర్యవంతుల్లో ఇష్టమైన సౌందర్యరాసిని (హూర్) ఎన్నుకునే స్వేచ్ఛాధికారాలను ప్రసాదిస్తాడు.

(తిర్మిజీ; అబూదావూద్)

వ్యాఖ్యానం:

ఆగ్రహం కలిగినప్పుడు మనిషి ప్రతీకారేచ్ఛతో రగిలిపోతుంటాడు. ప్రతీకారం తీర్చుకోనంత వరకు మనసులో రగిలే ఆగ్రహావేశాల అగ్ని చెల్లారదు. ఇది మనందరికి తెలిసిన విషయమే. కానీ ప్రతీకారం తీర్చుకునే శక్తి సామర్థ్యాలు ఉన్నప్పటికీ కేవలం దైవ ప్రసన్నత కోసం తన మనసులో రగిలే ప్రతీకారేచ్ఛను త్యాగం చేస్తాడో అలాంటి వ్యక్తికి

అల్లాహ్ పరలోకంలో మహోన్నతమైన ప్రతిఫలం బహుకరిస్తాడు. సమస్త సృష్టిరాసుల ముందు అతని గౌరవాన్ని ఇనుమడింపజేస్తూ నీ మనసులో రగిలిన ప్రతీకారేచ్ఛను త్యాగం చేసినందుకు ప్రతిగా స్వర్గ కన్యలలో నీ ఇష్టమొచ్చిన హూర్‌ను ఎంపిక చేసుకో అని ప్రకటిస్తాడు.

★ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ ఇలా ప్రవచించారని హజ్రత్ అనస్ రజియల్లాహు అన్‌హు వారు తెలిపారు: ఎవరైతే తన నోటిని (ఇతరులను దుర్భాషలాడడం వగైరాల నుండి) అదుపులో ఉంచుకుంటాడో అల్లాహ్ అతడిపై తెరగప్పి కాపాడుతాడు. (అంటే అతడి తప్పుల్ని ఇతరులకు తెలియకుండా చేస్తాడు). ఎవరైతే తన ఆగ్రహాన్ని నిగ్రహించుకుంటాడో, బిగమింగుతాడో, ప్రళయదినం నాడు అల్లాహ్ అతడ్ని తన శిక్ష నుండి కాపాడుతాడు. అతడు శిక్ష నుండి సురక్షితంగా ఉంటాడు.

మరెవరైతే, తన పాప క్షమాపణ కోసం అల్లాహ్‌ను మొరపెట్టుకుంటాడో, అల్లాహ్ అతని మొరను స్వీకరిస్తాడు. (అతడ్ని క్షమించివేస్తాడు)

(బైహఖీ)

సహనం అల్లాహ్‌కు ప్రియమైన సుగుణం

★ హజ్రత్ అబ్దుల్లాహ్ ఇబ్నె అబ్బాస్ రజియల్లాహు అన్‌హుమా గారి ఉల్లేఖనం ప్రకారం అబ్దే ఖైస్ తెగ నాయకుడు అషజ్జీతో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ ఇలా అన్నారు:

"అల్లాహ్‌కు అత్యంత ప్రీతికరమైన సుగుణాలు మీలో రెండున్నాయి. ఒకటి సహనం (అంటే కోపానికి గురికాకుండా ఉండడం) రెండవది తొందరపాటు లేకపోవడం."

(ముస్లిం)

సౌమ్యస్వభావం:

ఒకసారి అబ్దే ఖైస్ తెగకు చెందిన ఒక ప్రతినిధి వర్గం దైవ ప్రవక్త దర్శనం కోసం మదీనా పట్టణానికి వచ్చింది. అప్పుడు ఆ ప్రతినిధి వర్గం లోని వారంతా గబగబా తమ వాహనాల నుండి దూకి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి సన్నిధిలో హాజరయ్యారు. కానీ ప్రతినిధి వర్గనాయకుడు అయిన ముంజిర్ అలియాస్ అషజ్జ్ మాత్రం అందరికి మల్లే తొందరపడకుండా ప్రశాంతంగా సామానులన్నీ సర్దుకొని స్నానం చేసి బట్టలు మార్చుకుని హుందాగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ సన్నిధిలో భాగమయ్యాడు.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ కు ఈ ప్రవర్తన ఎంతగానో నచ్చింది. ఆ సందర్భం లోనే ప్రవక్త మహనీయులు ఆయనతో ఇలా అన్నారు: నీలో రెండు సుగుణాలున్నాయి. ఇవి దైవానికి ఎంతో ప్రీతిపాత్రమైనవి. ఒకటి సహన గుణం అంటే ఆగ్రహంతో అదుపుతప్పకపోవడం, ఆగ్రహాన్ని నిగ్రహించుకోవడం. మధ్య మార్గాన్ని అవలంభించడం. రెండు ఏ విషయంలోను తొందరపడక పోవడం, అసహనానికి లోను కాకుండా ఉండడం. ప్రతి పనిని ఎంతో నిభ్భరంగా ప్రశాంత చిత్తంతో హుందాగా నెరవేర్చడం.

ప్రతి పనిని ప్రశాంత చిత్తంతో నెరవేర్చాలి:

★ దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ ఇలా ఉపదేశించారని హజ్రత్ సహల్ బిన్ సాద్ సాఅీ రజియల్లాహు అన్‌హు గారు ఉల్లేఖించారు:

"పనులు నిబ్బరంగా, ప్రశాంతచిత్తంతో నెరవేర్చడం అల్లాహ్ తరఫునే. కంగారు, తొందరపాటు షైతాన్ ప్రభావం వల్ల జరుగుతుంది."

(తిర్మిజీ)

సౌదీఫైనల్:

అంటే ప్రతి పనిని ప్రతి బాధ్యతను ఎంతో ప్రశాంతంగా సమయస్ఫూర్తితో నెరవేర్చడం ఒక మంచి అలవాటు. ఇది అల్లాహ్ అనుగ్రహం ఉన్నవారికే ప్రాప్తమవుతుంది. దీనికి భిన్నంగా కంగారు, తొందరపాటు ఒక చెడు అలవాటు. దీనిలో షైతాన్ ప్రమేయం తప్పకుండా ఉంటుంది.

★ దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ ఇలా సెలవిచ్చారని అబ్దుల్లాహ్ బిన్ సర్జిస్ రజియల్లాహు అన్హు గారు ఉల్లేఖించారు:

"సౌశీల్యం, ప్రశాంతత, హుందాతనంతో తమ పనులు చక్కబెట్టుకొనే అలవాటు, మధ్యేమార్గం అనే ఈ మూడు సుగుణాలు దైవ దౌత్యం లోని 24 అంశాలలో ఒక అంశం."

(తిర్మిజీ)

సౌదీఫైనల్:

హదీసు అసలు ఉద్దేశం "పై మూడు విషయాల ప్రాముఖ్యాన్ని విషదవరిచి వాటిని ప్రోత్సహించడం". "దైవ దౌత్య అంశాల్లోని ఒక అంశం కావడం" అంటే దైవ ప్రవక్త జీవితం ఏ అద్భుతాలు, ఆదర్శాల సమ్మేలణమో, అందులో ఈ మూడు సుగుణాలు 24వ వంతు అని భావం కావచ్చు. లేక మానవుడి శీలనిర్మాణ విషయమై దైవ ప్రవక్తలు యే సుగుణాల గురించి బోధించేవారో, వాటిలో ఈ మూడు సుగుణాలు కలసి ఒక భాగం కావచ్చు. అంటే ఒకటి సౌశీల్యం, రెండు ప్రశాంతత, హుందాతనంతో పనులు చక్కబెట్టే అలవాటు, మూడు మధ్యేమార్గం.

మధ్యేమార్గం హదీసులోని 'ఇక్తెసాద్' అన్న అరబీ పదాన్ని మేము మధ్యేమార్గం అని అనువదించాము. అంటే ప్రతి పనిని ఎలాంటి పరిస్థితిలోనైనా సరై గందరగోళానికి గురికాకుండా న్యాయబద్ధ వైఖరితోనే నెరవేర్చాలని అర్థం. ఈ విషయానికి దైవ ప్రవక్త మహనీయులు తమ ఉపదేశాల్లో ఎంతో ప్రాముఖ్యతనిచ్చారు. చివరికి దైవారాధన (ఇబాదాత్) లాంటి మహత్తర ఆచరణల్లో సైతం ఆయనగారు మధ్యేమార్గాన్ని అవలంభించమని సూచించారు.

కొంత మంది సహచరులు పూర్తిగా దైవారాధనలోనే గడపాలని భావించి, ఎప్పుడూ పగలు ఉపవాసం, రాత్రిళ్ళు మేల్కొని నమాజులు చేయాలని ప్రణాలిక సిద్ధం చేసుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న దైవ ప్రవక్త వారిని తీవ్రంగా మందలించి అలాచేయకుండా వారించారు.

అదే విధంగా మరికొంత మంది సహచరులు తమ యావత్తు సంపదను దైవ మార్గంలో ధారపోయాలని నిర్ణయించుకున్నారు. అయితే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు, వారిని కూడా అలా చేయకుండా వారించి కేవలం మూడింట ఒక వంతు మాత్రమే ఖర్చుపెట్టండి అని ఆదశించారు. మొత్తం మీద 'ఇక్తెసాద్' అంటే మధ్యస్థం, సమత్వం అని మాత్రమే అర్థం.

కితాబుర్ రిఖాక్‌లోని అనేక హదీసుల్లో మీరు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి "అల్‌ఇక్తిసాద్ ఫిల్ ఖఖ్‌రి వల్ గినా" కి సంబంధించిన విషయం చదివే ఉంటారు. అంటే కలిమిలోనూ, లేమిలోనూ ఈ రెండు స్థితుల్లో మనిషి మధ్యస్త మార్గం పై నడవాలి అని అర్థం. దీన్నే హదీసులో దైవ దౌత్యం లోని ఒక భాగమని చెప్పడం జరిగింది.

paighamehidayath.tk

సీరతున్ నబీ

హజ్జతుల్ వదా

మూలం: జికిరే హబీబ్, 'మౌలానా అబ్దుల్ ఖవీ' అనువాదం: ఉమర్ ఫారూఖ్

హజ్జతుల్ వదా-చివరి హజ్:

తరువాతి సంవత్సరం అంటే 10వ హిజ్రీలో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు హజ్ చేయాలన్న కోరికను అందరి ముందు పెట్టారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి కోరిక విన్న తరువాత అందరూ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారితో పాటు హజ్ చేసే అవకాశం దొరికిందని నంబరవడిపోయారు. వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. అంతే కాకుండా ఎవరికి ఏ కారణము లేకపోతే తనతో పాటే హజ్ కు రావాలని మరియు సరిఅయిన పద్ధతిలో హజ్ చేసే విధానాన్ని చూసి నేర్చుకోవాలని ప్రకటన చేయించారు.

అంతే, వేల సంఖ్యలో మొగవారు, మరియు ఆడవారు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారితో హజ్ చేయడానికి బయలుదేరారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు తమ భార్యలను (ర.జి) కూడా వెంట తీసుకుని వెళ్ళారు. హజ్రత్ అలీ ర.జి (అల్లుడు) మరియు హజ్రత్ ఫాతిమా ర.జి (కూతురు) కూడా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారితో పయనమయ్యారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు దారిపొడవునా హజ్ చేసే విధానాన్ని వివరించసాగారు. మధ్య మధ్యలో ఇస్లాం యొక్క పునాదుల గురించి కూడా వివరించ సాగారు.

అరఫాత్ అనే ప్రదేశానికి చేరిన తరువాత జబలే రహ్మత్ (కొండ) మీద నుండి లక్ష లేక అంతకంటే ఎక్కువ మంది ఇస్లాం స్వీకరించిన వారిని ఉద్దేశించి మాట్లాడారు. అక్కడ కూడా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఇస్లాం యొక్క పునాదుల గురించి మరియు ముఖ్యమైన అంశాల గురించి వివరించారు. ఈ హజ్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి జీవితం లోని చివరి సంవత్సరం చేసిన హజ్ కాబట్టి చరిత్రకారులు దీనిని హజ్జతుల్ వదా అని అంటారు. ఇంకా ఇస్లాం యొక్క ప్రవచనాలను వూర్తిగా అందరి వరకు చేరవేసినందుకు దీనినే హజ్జతుల్ బలాగ్ అని మరియు ఇస్లాం యొక్క ముఖ్యమైన అంశాలను వివరించినందుకు గాను దీనినే హజ్జతుల్ ఇస్లాం అని కూడా అంటారు.

పరలోక పయనానికి సన్నాహాలు:

అసలు చూస్తే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు సఫర్ నెల నుండే పరలోక ప్రయాణానికి తయ్యారీ చేయసాగారు. దానికంటే ముందు హజ్ చేస్తున్న సమయంలో ఎప్పుడైతే "అల్ యౌమ అక్మల్తు లకుమ్ దీనకుమ్ వ అత్మంతు అలైకుమ్ నీమతీ వరజీతు లకుముల్ ఇస్లామ దీన" వాక్యాలను అల్లాహ్ పంపాడో అప్పుడే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు నేను మిమ్మల్ని మళ్ళీ కలవకపోవచ్చు, ఇక పై నేను మీతో హజ్

చేయకపోవచ్చు అని అన్నారు. హజ్ నుండి తిరిగి వచ్చిన తరువాత ఎప్పుడైతే "ఇజా జాఅ నస్‌రుల్లాహి వల్ ఫత్హ్" వచ్చాయో అప్పటి నుండి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు అల్లాహ్ నామస్మరణం, అల్లాహ్‌కు స్తోత్రములు చెల్లించుకోవడం మరియు క్షమాపణలు కోరుకోవడంలో పూర్తిగా నిమగ్నమైపోయారు. ముఖ్యమైన విషయాల గురించి ప్రమాణాలు చేయించుకోసాగారు. మరియు తమ అనుచరులకు సూచనప్రాయంగా ఓర్పు వహించాలని చెప్ప సాగారు.

ఒకరోజు ఉహద్ యుద్ధంలో చనిపోయిన వారి సమాధుల వద్దకు వెళ్ళి వారి కోసం ప్రార్థించారు. మరొక రోజు జన్నతుల్ బఖీ (స్మశానానికి) వెళ్ళి వారి కోసం ప్రార్థించారు. మీరు అదృష్టవంతులు. మీరు అన్ని ఇహలోక పరీక్షల నుండి విముక్తి పొందారు. రాత్రి పూట కీచురాళ్ళు ఒకదాని తరవాత మరొకటి బయటకు వస్తాయో అలాగే అనర్థాలు ఒకటి తరువాత ఒకటి వస్తున్నాయి. వెనుక వచ్చేది ముందు వచ్చినదాని కంటే భయంకరమైనది అని వారందరిని ఉద్దేశించి అన్నారు.

ఒకసారి హజ్రత్ ఫాతిమా ర.జి గారితో "ప్రతి సంవత్సరం రమజాన్ నెలలో హజ్రత్ జిబ్రయీల్ అలైహిస్సలామ్ నా వద్దకు వచ్చి మొత్తం ఖుర్‌ఆన్ వివేవారు. కానీ ఈ సంవత్సరం రెండు సారు విన్నారు. నా పరలోక ప్రయాణానికి సమయం ఆసన్నమైనదని అనుకుంటున్నాను" అని చెప్పి ఆ సంవత్సరం 20 రోజులు మసీదులో ఏతెకాఫ్ చేశారు.

(ఇక్కడ మనం తెలుసుకోవలసింది ఏమిటంటే మానవుడు తన జీవితం యొక్క ఆఖరి సమయంలో ప్రార్థనలను మరియు అల్లాహ్‌ను మన్నించమని గడిపిన జీవితంలో జరిగిన తప్పులను క్షమించమని ఎక్కువగా ప్రార్థిస్తూ గడపాలి. అల్లాహ్ యొక్క ధ్యాసని మరియు ధ్యానాన్ని మనసులో ఎల్లప్పుడూ ఉంచుకోవాలి. కాని విషాదమైన సంగతి ఏమిటంటే ఈ రోజుల్లో (చివరి సమయంలో) అందరిలో ఇహలోక వాంఛలు మరియు వాటి ధ్యాస ఎక్కువగా సాగుతుంది).

మరొకసారి మసీదులోని మింబరు పై నుండి ముస్లింలను ఉద్దేశించి నేను మిమ్మల్ని అల్లాహ్‌ను ఎల్లప్పుడూ మనసులో ఉంచి నిష్టగా ఉండాలని కోరుతున్నాను. నేను మిమ్మల్ని అల్లాహ్‌కు అప్పగిస్తున్నాను. ఇక అల్లాహ్ యొక్క ప్రేమను మరియు ఆయన పట్ల ఉండవలసిన భయాన్ని మరొకసారి గుర్తుచేస్తున్నాను అని అన్నారు. తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ముస్లింల కొరకు అల్లాహ్ తో ప్రార్థనలు చేశారు.

వ్యవహారాలలో

ఒకసారి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు మసీదులో తమ అనుచరులతో నేను మీలో ఎవరినైనా కొట్టి ఉంటే లేక తిట్టి ఉంటే నన్ను క్షమించండి. లేకపోతే ఒదులు తీర్చుకోండి. నేను కనుక మీలో ఎవరికైనా డబ్బులు బాఖీ ఉంటే నన్ను క్షమించండి లేక ప్రతీకారము తీర్చుకోండి. గుర్తుపెట్టుకోండి ! ఇహలోకంలో ఇచ్చిపుచ్చుకోవటం చాలా సులభం. నా మీద ఉన్న గౌరవంతో, లేదా భయంతో నన్ను అడుగకుండా వదిలివేయకండి. పరలోకంలో ఇచ్చిపుచ్చుకోవటాలు అనుకున్నంత తేలిక కాదు అని అన్నారు.

చివరి రోజులు:

29వ తారీఖు సఫర్ 11వ హిజ్రీ నాడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఒకరు చనిపోతే వారి కోసం అంతిమ ప్రార్థనలు చేయడానికి వెళ్ళి వస్తుండగానే వారి ఆరోగ్యం క్షీణించింది. తలనొప్పి

మరియు జ్వరం తో బాధపడసాగారు. జ్వరం ఎంత ఎక్కువగా ఉందంటే వారితలపై ఉన్న రుమాలు పై నుంచి కూడా జ్వరం యొక్క సెగ తగల సాగింది.

ఆ పరిస్థితుల్లో కూడా 11 రోజులు మసీదుకెళ్ళి నమాజు ఆచరించేవారు. చివరి రోజుల్లో భార్యలందరినీ పిలిపించి హజ్రత్ ఆయిషా ర.జి గారి గృహములో నివాసముండేందుకు అనుమతిని కోరారు. వారందరూ మనస్ఫూర్తిగా అంగీకరించారు. చివరి రోజుల్లో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఎల్లప్పుడూ **అల్లాహుమ్మ మగ్ఫిర్లీ వ అల్హిఖ్నీ బిర్రఫీఖిల్ ఆలా** అని ప్రార్థిస్తుండేవారు. (ఓ అల్లాహ్ నన్ను క్షమించండి మరియు రఫీఖే ఆలా తో కలపండి. రఫీఖే ఆలా అంటే పరలోకంలో ప్రవక్తలు మరియు అమర వీరుల స్థానం. ఇంకో చోట **అన్అమల్లాహు అలైహిమ్ మినన్ నబియ్యీన వస్సిద్దీఖిన వష్ షుహాదాయి వస్సాలిహీన** అని అనేవారని పొందపర్చబడింది.

ఒకరోజు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు తమ ఆరోగ్యం కుదుట పడినట్లు అనిపిస్తే స్నానం చేసి మసీదుకు వెళ్ళారు. అక్కడ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి దర్శనం కోసం వెయ్యి కళ్ళతో ఎదురు చూస్తున్న అనుచరులను ఉద్దేశించి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు మీకంటే ముందు తెగలవారు తమ ప్రవక్త యొక్క సమాధిని ప్రార్థనా మందిరాలుగా మార్చేశారు. అల్లాహ్‌కు అటువంటి పనులు ఇష్టం లేదు. మరియు అటువంటి పనులు చేయడం వల్ల ఆయనకు కోపం తెప్పించిన వారవుతారు. శ్రద్ధగా వినండి ! మీరు అలా చేయకండి. అల్లాహ్ యొక్క కోపానికి కారకులు కాకండి. నేను మీ వరకు ఈ విషయాన్ని చేరవేసాను. (ఇకమీరు దీన్ని పాటించండి) అని అన్నారు.

తరువాత అల్లాహ్ సాక్షిగా తనకు అల్లాహ్ అప్పచెప్పిన పనిని పూర్తిచేశానని చెప్పారు. తరువాత మింబరు పై నిలబడి అల్లాహ్ తన సేవకులలో ఒకడిని ఇహలోకం మరియు పరలోకంలో నుండి ఒకదాన్ని ఎంచుకోమని అడిగితే అతడు పరలోకాన్ని ఎంచుకున్నాడు అని అన్నారు. (ఆ మాటలు విన్న హజ్రత్ అబూ బకర్ సిద్దీఖ్ ర.జి గారు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి ఆఖరి సమయం ఆసన్నమైందని అర్థం చేసుకున్నారు. మేము మా యొక్క మా పిల్లల యొక్క ప్రాణాలను (మీ బదులుగా) బలివ్వడానికి సిద్ధంగా ఉన్నాము అని ఏడుస్తూ అన్నారు. దానికి ప్రవక్త గారు ఓర్చుకో, నా తరువాత మసీదులోకి తెరవబడే ద్వారాలన్నిటిలో ఒక్క హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహు అన్హు గారి ద్వరము తప్ప అన్నిటినీ మూసివేయండని అన్నారు. మరియు నాకు తెలిసినంత వరకు హజ్రత్ అబూబకర్ ర.జి గారి కంటే శ్రేష్ఠులు ఎవ్వరూ లేరు. నేను కనుక ఎవరినైనా నా మిత్రునిగా చేసుకోవాలని అనుకుంటే (ఇహలోకంలో) తప్పకుండా హజ్రత్ అబూ బకర్ ర.జి ని మిత్రునిగా చేసుకునేవాడ్ని). హజ్రత్ అబూ బకర్ ర.జి నా యొక్క తమ్ముడు, సహచరుడు. పరలోకంలో అల్లాహ్ మా ఇద్దరినీ స్నేహబంధంతో జతపరుస్తాడని అన్నారు.

తరువాత అన్‌సార్ గురించి కొన్ని ముఖ్యమైన సంగతులను చెప్పారు. వారు సహాయసహకారాలు అందించిన తీరును ప్రశంసిస్తూ వారి మంచిని గ్రహించి చెడును నిగ్రహించుకోమని చెప్పారు.

హిజ్రత్ ఫాతిమా బిన్తె రసూలుల్లాహ్ (స)

మూలం: తజ్‌కిర ఎ సహాబియ్యాత్, 'తాలిబ్ హాషిమ్'

మదీనా హిజ్రత్ చేసే సమయానికి ఫాతిమా (ర.జి) యుక్త వయసుకు చేరుకున్నారు. హజ్రత్ అబూబకర్ (ర.జి) దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్‌కు ఫాతిమా (ర.జి) కోసం పెళ్లి సంబంధం పంపారు. కాని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు మిన్నకుండిపోయారు. దైవాజ్ఞ ఎలా అయితే అలా జరుగుతుంది అన్నారు. తరువాత ఉమర్ (ర.జి) కూడా సంబంధం పంపారు. వారికీ అదే విధంగా జవాబిచ్చారు. కొన్ని రోజుల తరువాత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు హజ్రత్ ఫాతిమా (ర.జి) సంబంధం హజ్రత్ అలీ (ర.జి) గారితో నిశ్చయించారు. ఈ సంబంధం గురించి విభిన్న ఉల్లేఖనాలున్నాయి.

ఒక ఉల్లేఖనం ప్రకారం హజ్రత్ అలీ (ర.జి) గారు విడిపించిన ఓ బానిస స్త్రీ ఒకరోజు వారితో దైవప్రవక్తకు ఎవరైనా ఫాతీమా సంబంధం పంపారా అనడిగింది. దానికి నాకు తెలియదు అని జవాబిచ్చారు. మరి మీ సంబంధం ఎందుకు పంపరని ప్రశ్నించగా పెళ్ళిచేసుకోడానికి నా వద్ద ఏముందని పంపను అన్నారు. ఆ సజ్జనురాలు తన ఒత్తిడితో అలీ (ర.జి) గారిని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి వద్దకు పంపారు. హజ్రత్ అలీ (ర.జి) దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి వద్దకు వెళ్లారు. సిగ్గు, బిడియాలతో ఏమీ చెప్పలేక తలవంచుకొని మౌనంగా కూర్చున్నారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు నేరుగా దృష్టి సారించి "అలీ ఏమిటీ? ఈవేళ అసాధారణంగా మౌనంగా ఉన్నావు? ఫాతిమాతో పెళ్లి సంబంధం కాని ఏమైనా తీసుకొచ్చావా?" అని అడిగారు. దానికి వారు అవునని సమాధానమిచ్చారు. అయితే నీ వద్ద మహర్ ఇచ్చేందుకు ఏమైనా ఉందా అనడిగారు. హజ్రత్ అలీ (ర.జి) లేదు అని జవాబిచ్చారు. అయితే నేను నీకు ఇచ్చిన కవచములనే మహర్‌గా ఇవ్వు అన్నారు. హజ్రత్ అలీ (ర.జి) దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి ఉపదేశాన్ని అంగీకరించి తన వద్ద ఉన్న కవచాన్ని అమ్మేందుకు బజారుకు వెళ్ళారు. దారిలో హజ్రత్ ఉస్మాన్ (ర.జి) గారు కలిశారు. ఆయన నాలుగు వందల దిర్హములలో ఆ కవచాన్ని కొన్నారు. అదే కవచాన్ని అలీ (ర.జి) గారికి కానుకగా ఇచ్చారు. హజ్రత్ అలీ (ర.జి) గారు ఆ నగదును దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారికి ఇవ్వగా ప్రవక్త వారు ఇలా అన్నారు మూడింతల రెండు వంతులు సుగంధ ద్రవ్యాల కోసం ఖర్చు చేయండి. మూడవ వంతు పెళ్లి సామానులు, ఇతర గృహోపకరణాలు తెచ్చుకోండి. అనస్ (ర.జి)ను వెళ్లి అబూ బకర్, ఉమర్, అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ ఇతర ముహాజిర్లు, అన్సార్లను పిలుచుకురమ్మని ఆజ్ఞాపించారు. అందరూ రాగానే ప్రవక్త సల్లల్లాహు అలైహి

వసల్లమ్ వారు మింబర్ పైకెక్కి నికాహ్ ఖుత్బా చదివారు. “నాలుగు వందల తులాల వెండి మహర్‌పై ఫాతిమాను నీ నికాహ్‌లో ఇచ్చాను, నీకు సమ్మతమేనా? అని సభాముఖంగా ప్రశ్నించగా హజ్రత్ అలీ (ర.జి) వారు సంతోషంగా సమ్మతమే అని జవాబిచ్చారు. తరువాత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఇరువురి కొరకు ప్రార్థించారు. ఒక పళ్లెము ఖర్జూరాలను అకడున్నవారికి పంచారు. వివాహ సమయంలో హజ్రత్ ఫాతిమా (ర.జి) గారి వయస్సు 15 సంవత్సరాలు. హజ్రత్ అలీ (ర.జి) గారి వయస్సు 21 సంవత్సరాలు. హజ్రత్ అలీ (ర.జి) వారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి నివాసానికి కొంత దూరంలో ఓ ఇంటిని అద్దెకు తీసుకున్నారు. ఫాతిమా వీడ్కోలు జరిగిన తరువాత అదే ఇంటి ఇల్లాలయ్యారు. వీడ్కోలుకు ముందు దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ అలీ రజియల్లాహు అన్హు ను పిలిచారు. తన పవిత్ర హృదయ ఫలకంపై ఆయన శిరమునుంచి నుదుటిపై ముద్దాడారు.

---

1. క్రిందటి సంచికలో హజ్రత్ ఇబ్రాహీమ్ అలైహిస్సలామ్ గారి వృత్తాంతములో హజ్రత్ హాజరా ను బానిసగా పేర్కొన్నారు. కాని ఓ ప్రసిద్ధి చెందిన విద్వాంసులు ఆమె బానిస కాదని, ఆమె ఒక రాకుమారి అని పేర్కొన్నారు. దీనికి సంబంధించి మేము మరో ముఫ్తీ సాహెబ్‌ను దర్యాప్తుచేయగా పైగామ్ ఎ హిదాయత్ లో వ్యాసాలు మనలాంటి సాధారణ ఆలింలే వ్రాస్తారు. కాబట్టి అవి ప్రామాణికమైనవని చెప్పలేము. హజ్రత్ పెద్ద విద్వాంసులు వారి మాట ప్రామాణికమైనది అని అన్నారు.

జ: హజ్రత్ ఇబ్రాహీమ్ అలైహిస్సలామ్ గారు వారి సతీమణి అయిన హజ్రత్ సారా రజియల్లాహు అన్హా గారిని తీసుకుని ఓ ప్రాంతానికి వలస వెళతారు. ఆ ప్రాంతాన్ని పరిపాలించే రాజు చాలా దుర్మార్గుడు. హజ్రత్ సారా రజియల్లాహు అన్హా గారి అందము గురించి విన్న అతడు ఆమెను వసపర్చుకోవాలని అనుకుంటాడు. కాని హజ్రత్ సారా రజియల్లాహు అన్హా గారు అల్లాహ్ తో ప్రార్థించగా అతడు తన ప్రయత్నాలలో విఫలమై చివరకు బుద్ధి తెచ్చుకుని ఆమెకు హాజరా అను ఓ బానిసను ఇచ్చి పంపించాడని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు తెలిపారు. చూడండి హదీసు గ్రంథాలైన బుఖారీ: 2217; ముస్లిం: 2371; సుననుల్ కుబ్రా లిన్ నసయీ: 8317. అలాగే చారిత్రక గ్రంథాలైన తారీఖే తబరీ: 1/245–246; అల్ కామిల్ ఫిత్ తారీఖ్: 1/91–92; తారీఖ్ ఇబ్నుల్ వర్దీ: 1/14; తారీఖ్ ఇబ్నె కసీర్ (అల్ బిదాయా వన్ నిహాయా): 1/176.

మాకు తెలిసినంత వరకు హజ్రత్ హాజరా రజియల్లాహు అన్హా గారు ఒక రాకుమారి అని ప్రామాణిక హదీసులలో ఎక్కడ కూడా ప్రస్తావించబడలేదు. అందుకే ప్రముఖ విద్వాంసుల ఏ పుస్తకములోనూ ఈ విషయం వ్రాయబడలేదు. మీరు ఉటంకించిన ఈ విషయానికి ఏదైనా బలమైన ఆధారము ఖుర్ఆన్ లేక హదీసు నుండి ఉంటే చూపించగలరు.

పైగామ్ ఎ హిదాయత్‌లో పనిచేసే సాధారణ ఆలింలు వ్యాసాలు వ్రాయరు. ప్రముఖ విద్వాంసులు వ్రాసిన పుస్తకాలు, వ్యాసాలను కేవలం అనువదించి పాఠకులకు అందిస్తారు. ఏదైనా వ్యాసము వ్రాయాల్సి వస్తే చివరకు పాఠకుల సందేహాలకు సమాధానాలు వ్రాయాల్సి వచ్చినా ప్రముఖ విద్వాంసులు మౌలానా ముహమ్మద్ అబ్దుల్ ఖవీ గారి నుండి ఆమోదము పొందిన తరువాతే ప్రచురిస్తారు.

నియమ నిబంధనలు

యే సందర్భాలలో వజూ అనివార్యము అవుతుంది?

సందర్భానుసారం వజూ యొక్క ఆదేశాలు మారుతుంటాయి. కొన్ని సందర్భాలలో వజూ చేయడం అనివార్యమైపోతుంది, మరి కొన్ని సందర్భాలలో అనివార్యము కాకపోయినప్పటికీ వజూ తప్పక చేయాల్సిఉంటుంది. కొన్ని సందర్భాలలో వజూ చేయడం సున్నత్ అయితే మరికొన్ని సందర్భాలలో వజూ చేయడం కేవలం ముస్తహబ్ అనగా అభిలషనీయమవుతుంది.

ఇన్‌షాల్లాహ్ ఈ సంచికలో వజూ ఏ సందర్భాలలో ఫరజ్ అనగా అనివార్యమవుతుందో వివరంగా చూద్దాం.

వజూ అనివార్యమైన సందర్భాలు:

నాలుగు సంధర్భాలలో వజూ అనివార్యము (ఫరజ్) అవుతుంది.

1. నమాజు చేయడానికి సిద్ధమైనప్పుడు. (అది ఫరజ్, సన్నత్, నఫిల్ ఏ నమాజు అయినా సరే) అల్లాహ్ తఆలా దివ్య ఖుర్‌ఆన్‌లో ఈ విధంగా ఆదేశిస్తున్నారు;

యా అయ్యుహల్లజీన ఆమనూ ఇజా కుమ్‌తుమ్ ఇలస్సలాతి ఫగ్‌సిలూ వుజూహకుమ్ వ అయ్‌దియకుమ్ ఇలల్ మరాఫిఖి వమ్‌సహూ బిరుఊసికుమ్ వ అర్‌జులికుమ్ ఇలల్ కాబైన్

ఓ విశ్వాసుల్లారా ! మీరు నమాజు కొరకు నిలబడనిప్పుడు మీ ముఖాలను, మీ చేతులను మోజోళ్ల వరకు కడగండి. మీ తలపై మసాహ్ చేయండి అలాగే మీ కాళ్లను చీలమండలాల (గిలక) వరకు కడగండి.

ఈ వచనములో ''నమాజు కొరకు నిలబడినప్పుడు" అని ఉంది. అంటే ఇఖామత్ చెప్పేటప్పుడు నమాజు చేయడానికి నిలబడి వజూ చేసేందుకు వెళ్ళమని కాదు. దాని అర్థం "ఇజా అరద్తుమ్'' అనగ నమాజు చేయాలని అనుకునప్పుడు వజూ చేయండి అని అర్థం.

ఇక్కడ ప్రముఖ ముఫస్సిర్ (దివ్య ఖుర్‌ఆన్ వ్యాఖ్యానకర్త) అయిన ఇమామ్ ఇబ్నె కసీర్ రహ్మతుల్లాహి అలైహ్ గారు ఓ మంచి విషయాన్ని తెలిపారు. అదేమిటంటే పై వచనములో నమాజు చేయడానికి సిద్ధమైన ప్రతి ఒక్కడికీ వజూ చేయమని ఆదేశించబడింది. అతడికి వజూ ఉన్నా లేకపోయినా. అనగా వజూ లేని వాడు ఎలాగో వజూ చేయాల్సిందే కాని ఒకతను ఇంతక ముందు వజూ చేసున్నాడు, అతడి వజూ భంగము కాలేదు అయినా అతడు కూడా నమాజు వేళ అయ్యాక నమాజు చేసే ముందు వజూ చేయాలని ఈ వచనములో ఆదేశించబడింది. కాని ఈ వచనము ప్రకారము ముందు నుంచి వజూ లేనివాడి కొరకు వజూ చేయడం అనివార్యము. (అతడు వజూ చేయనిదే నమాజు చేయలేడు) కాని ముందు నుంచే వజూ ఉంటే అతడు కూడా వజూ చేయాలి. కాని ఇది అతడి కొరకు అనివార్యము కాదు. అదే

వజూతో నమాజు చేసుకున్నా అతడి నమాజు అయిపోతుంది, కాని కొంత పుణ్యము తగ్గుతుంది.

దీనికి ఆధారంగా వారు కొన్ని హదీసులను కూడా ప్రస్తావించారు, అవి కూడా చూద్దాం.

"దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ప్రతీ నమాజుకు వజూ చేసేవారు. కాని ఫతెహా మక్కా రోజు అసాధారణంగా వారు ఒకే వజూతో పలు నమాజులు చేశారు. ఇది గమనించిన హజ్రత్ ఉమర్ రజియల్లాహు అన్హు గారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారితో ఇలా అన్నారు: "ఓ దైవ ప్రవక్తా! మీరు ఎన్నడూ లేని విధంగా ఇవాళ ఓ పని (ఒకే వజూతో పలు నమాజులు) చేశారు". దానికి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఓ ఉమర్! నేను కావాలనే అలా చేశాను అని సమాధానమిచ్చారు."

ఫతెహ్ మక్కా ఇది హిజ్రీ శఖము 8వ సంవత్సరములో జరిగిన సంఘటన. అంటే దాదాపు 10–15 సంవత్సరాల వరకు వారు ప్రతీ నమాజుకు వజూ చేస్తూనే వచ్చారు. కేవలం ఆ సందర్భమున మాత్రమే ఒకే వజూతో పలు నమాజులు చేశారు. అదికూడా కావాలని. ఎందుకంటే వారు గనక అలా చేయకపోతే ఒక్క వజూతో ఒక్క నమాజు మాత్రమే చదవాలని వారి శిష్యులు అపోహకు గురయ్యే అవకాశము ఉంది. అలా వారు అపోహకు గురి కాకూడదనే వారు మక్కాలోని అవిశ్వాసులపై యుద్ధానికి వచ్చినప్పుడు ఒక వజూతో పలు నమాజులు చేసి ఇలా కూడా చేయవచ్చు అని చూపించారు.

హజ్రత్ ఇబ్నె ఉమర్ రజియల్లాహు అన్హుమా ఉల్లేఖించిన మరొక హదీసులో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఇలా వజూ ఉన్నపటికి కూడా నమాజు వేళ అయిన తరువాత మళ్ళీ వజూ చేసి నమాజు చేయడం యొక్క ఘనతను తెలియజేస్తూ **"అలా చేసే వారికి పది పుణ్యములు లభిస్తాయి"** అని అన్నారు. మరి పుణ్యాల విషయములో అల్లాహ్ తఆలా యొక్క జాబితా ఏమిటో మనము మేరాజ్ యాత్రను ప్రస్తావించినప్పుడు మీరు తెలుసుకున్నారు. అల్లాహ్ తఆలా, మనిషి ఒక పుణ్యము సంపాదిస్తే దానికి 10 నుండి 700 రెట్లు ఎక్కువ ప్రతిఫలాన్ని ప్రసాదిస్తారు. అందుకే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఎప్పుడూ వజూ ఉన్నపటికి ప్రతీ నమాజుకు కొత్తగా వజూ చేసేవారు.

అలాగే హజ్రత్ అలీ రజియల్లాహు అన్హు వారు కూడా వజూ ఉన్నా లేకున్నా ప్రతీ నమాజుకు వజూ చేసి పై వచనాన్ని పఠించేవారు. అనగా వారు ఈ వచనములో ఇవ్వబడిన ఆదేశము ప్రకారము నేను ప్రతీ నమాజుకు వజూ చేస్తున్నాని తెలియజేసేవారు.

మరి వజూ ఉన్నప్పటికీ పుణ్యం కోసం మళ్ళీ వజూ చేసేవారు పూర్తి వజూ అందులోని సున్నతులు, ముస్తహబులు అన్నిటినీ పాటిస్తూ చేయాలా? లేక ఫరాయిజ్ మాత్రమే చేసుకున్నా ఈ పుణ్యము లభిస్తుందా? అనే సందేహము రావచ్చు. ఇమామ్ ఇబ్నె కసీర్ రహ్మతుల్లాహి అలైహి గారు ఇక్కడ మరో ఉల్లేఖనాన్ని వ్రాసి దాని సమాధానము కూడా ఇచ్చారు. అదేమిటంటే **హజ్రత్ ఉమర్ రజియల్లాహు అన్హు వారు కొన్నింత వజూ చేసి అనగా సున్నత్ లేక ముస్తహబ్ కార్యాలను వదిలేసి ఫరాయిజ్‌ను మాత్రమే చేసి "ఇది వజూ ఉన్నవాడు మరులా చేసే వజూ" అని అన్నారు.**

2. జనాజా నమాజు కొరకు:

జనాజా నమాజు చదవడానికి వజూ అనివార్యం. ఎందుకంటే అది కూడా నమాజే. మరి పై వచనములో నమాజు చదివేటప్పుడు వజూ

తప్పక చేయాలని ఆదేశించబడింది. అలాగే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు కూడా ఇలా సెలవిచ్చారు: **"వజూ భంగమైనచో మళ్ళీ వజూ చేయనిదే అల్లాహ్ తఆలా మీ నమాజును స్వీకరించడు."** (బుఖారీ; ముస్లిం). అలాగే మరోచోట ఇలా ఉపదేశించారు: **"వజూ లేనిదే నమాజు స్వీకరించబడదు".** కాబట్టి జనాజా నమాజు చేయడానికి వజూ అనివార్యము.

3. సజ్‌ద ఎ తిలావత్

దివ్య ఖుర్‌ఆన్ లో 14 ప్రత్యేక వచనములు ఉన్నాయి. వాటిలో ఏ ఒక్కటి పఠించినా లేక విన్నా పఠించినవాడు, విన్నవాడు ఇద్దరూ సజ్దా చేయాలి. దీన్ని సజ్ద ఎ తిలావత్ అంటారు. ఈ సజ్ద ఎ తిలావత్ చేయడానికి కూడా వజూతో ఉండడం తప్పనిసరి. ఒకవేళ వజూ లేకుండానే సజ్దా చేసుకుంటే అ సజ్దా స్వీకరించబడదు. దీని ఆధారము సునన్‌ుల్ కుబ్రా లిల్ బైహఖీలో ఉల్లేఖించబడిన హజ్రత్ అబ్దుల్లాహ్ ఇబ్నె ఉమర్ ర.జి గారి ఈ వచనము: **"లా యసుజుదుర్ రజులు ఇల్లా వహువ తాహిరున్"** పరిశుద్ధ స్థితిలోనే సజ్దా చేయవలెను. **"వలా యుసల్లీ అలల్ జనాజతి ఇల్లా వహువ తాహిరున్"** పరిశుద్ధ స్థితిలోనే జనాజా నమాజు చదవ వలెను. ఈ ఉల్లేఖనము ప్రామాణికమైనదని హాఫిజ్ ఇబ్నె హజర్ అస్కలానీ రహ్మ గారు ఫత్‌హుల్ బారీలో పేర్కొన్నారు. కాబట్టి జనాజా నమాజుకైనా, సజ్ద ఎ తిలావత్ కోసమైనా వజూ అనివార్యము.

4. "దివ్య ఖుర్‌ఆన్"ను తాకడానికి:

దివ్య ఖుర్‌ఆన్ ను తాకడానికి కూడా వజూ అనివార్యము. వజూ లేనిదే ఖుర్‌ఆన్‌ను తాకరాదు.

ఈ మధ్య కొంత మంది వజూ లేకుండానే దివ్య ఖుర్‌ఆన్ ను తాకవచ్చని ముస్లింలలో తప్పుడు ప్రచారము చేస్తున్నారు. అంచేత ఈ అంశాన్ని ఆధారాలతో సహా కొంత వివరంగా వ్రాస్తున్నాము.

మొదటి ఆధారము దివ్య ఖుర్‌ఆన్ నుండి:

అల్లాహ్ తఆలా దివ్య ఖుర్‌ఆన్‌లో ఇలా సెలవిస్తున్నారు: **"లా యమస్సుహూ ఇల్లల్ ముతహ్హరూన్"** దానిని పరిశుద్ధులు తప్ప మరెవ్వరూ తాకలేరు. (సూరే వాఖియా: 56:79)

ఇమామ్ ఇబ్నె కసీర్ రహ్మతుల్లాహి అలైహ్ గారు పై వచనానికి సంబంధించి పలువురు ముఫస్సిరీన్‌ల అభిప్రాయాలను పేర్కొన్నాక వారు ఇలా వ్రాశారు: "మరికొందరి ప్రకారం 'పరిశుద్ధులు మాత్రమే తాకగలరు' అంటే జనాబత్ మరియు హదస్ నుండి పరిశుభ్రముగా ఉన్నవారని అర్థం. ఇది ప్రసంగరూపకమైన వాక్యము (డిక్లరేటివ్ సెంటెన్స్) అయినప్పటికీ ఇక్కడ ఆజ్ఞార్థక (ఇంపరేటివ్) భావాన్ని గ్రహించాలి. దీని అర్థం ఏమిటంటే విశ్వాసులు అపరిశుద్ధ స్థితిలో దివ్య ఖుర్‌ఆన్ ను ముట్టుకోకూడదు. ఒక హదీసులో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఇస్లాం యొక్క బద్ధ శత్రువుల ప్రాంతానికి దివ్య ఖుర్‌ఆన్ ను తీసుకెళ్ళవద్దని, అది కాఫిర్ల చేతికి దొరికే అవకాశము ఉందని ఆదేశించారు. (ముస్లిం)

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి హదీసుల నుండి ఆధారము:

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఇస్లామీయ సాంప్రదాయాలు, ఆదేశాలకు సంబంధించి హజ్రత్ అమ్ర్ ఇబ్నె హజమ్ రజియల్లాహు అన్‌హు కు ఏదైతే లేఖ వ్రాయించి పంపించారో అందులో వారు **"లా యమస్సుహూ ఇల్లా తాహిరున్"** "ఖుర్‌ఆన్ ను పరిశుద్ధులు మాత్రమే తాకవలెను" అని పేర్కొన్నారు. (ముఅత్తా ఇమామ్ మాలిక్) ఇమామ్ జుహ్రీ రహ్మతుల్లాహి అలైహ్ గారు తాము స్వయంగా ఆ లేఖను చూశారని, అందులో వారు ఈ ఆదేశము కూడా పేర్కొనబడి

ఉందని తెలిపినట్లు మరాసిలే అబీ దావూద్ లో పేర్కొన్నారు. (తఫ్సీరే ఇబ్నె కసీర్)

ఇబ్నె హజమ్ రజియల్లాహు అన్హు గారికి వ్రాయబడిన ఈ లేఖ 10 సనదులతో ఉల్లేఖించబడింది. ఈ సనదుల్లో కాస్తంత లోపము ఉన్నవటికీ అది సనదుల కసరత్తు వల్ల దూరమైపోతుందని హదీసు విద్వాంసులు స్పష్టం చేశారు. అంతే కాకుండా ఈ లేఖకు తలక్కీ బిల్ కబూల్ ప్రాప్తించింది. అనగా సహాబా, తాబయీన్, తబే తాబయీన్ నుండి ఇవాల్టి వరకు ప్రతీ కాలములోనూ విద్వాంసులు దీన్ని దృవీకరిస్తూ వచ్చారు. ఇందులో పేర్కొనబడిన ఆదేశాల ప్రకారం అమలు చేశారు. కాబట్టి ఇలాంటి హదీసును దృవీకరించడానికి ఇక సనదును పరిశీలించే అవసరము లేదని హాఫిజ్ ఇబ్నె అబ్దుల్ బర్ రహ్మతుల్లాహి అలైహ్ గారు పేర్కొన్నారు. దీన్ని దృవీకరించిన విద్వాంసుల పేర్ల ఓ పెద్ద లిస్ట్ ఉంది. కాబట్టి జయీఫ్ జయీఫ్ అంటూ ఈ ఉల్లేఖనాన్ని ప్రామాణికమైనది కాదని ఎవరైనా అజ్ఞానులు మాయమాటలు చెబితే వాటిని ఏమాత్రము ఖతరుచేయనక్కరలేదు.

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి శిష్యుల ఆచరణ నుండి ఆధారాలు:

ప్రామాణికమైన సనదుతో హజ్రత్ సల్మాన్ ఫార్సీ రజియల్లాహు అన్హు గారి ఓ అసర్ హదీసు గ్రంధాలలో ప్రస్తావించబడింది. హజ్రత్ సల్మాన్ ఫార్సీ రజియల్లాహు అన్హు వారు తమ కాలకృత్యాలు తీర్చుకోడానికి వెళ్ళి తిరిగొస్తుండగా ఆ రోజు వారి సన్నిధిలో ఉన్న హజ్రత్ అల్‌కమా లేక అబ్దుర్రహ్మాన్ ఇబ్నె యజీద్, వారితో ఇలా అన్నారు: హజ్రత్ మీరు దయచేసి వజూ చేసుకోండి, ఎందుకంటే మేము దివ్య ఖుర్ఆన్ లోని కొన్ని వచనముల గురించి మీతో కొన్ని ప్రశ్నలు అడగాలనుకుంటునాట్నము.'' దానికి వారు "ఖుర్ఆన్ ను తాకాలంటే వజూ కావాలి, నేను ఖుర్ఆన్ ను తాకకుండానే సమాధానమిస్తాను. మీ ప్రశ్నలేమిటో అడగండి'' అని సమాధానమిచ్చారు. (హాకిమ్; బైహఖీ; ముసన్నఫ్ ఇబ్నె అబీ షైబహ్; దారకుత్నీ వగైరా)

మరో ఉల్లేఖనం ప్రకారం హజ్రత్ సాద్ ఇబ్నె అబీ వక్కాస్ రజియల్లాహు అన్హు గారి కుమారులైన ముస్అబ్ ఇబ్నె సాద్ రహ్మతుల్లాహి అలైహ్ వారు ఒక సందర్భమున దివ్య ఖుర్ఆన్ ను చేతిలో పట్టుకుని వారి వద్ద నిలబడి ఉన్నారు. ఒక్కసారిగా వారు తమ శరీరాన్ని గోక్కున్నారు. అది చూసిన హజ్రత్ సాద్ రజియల్లాహు అన్హు వారు "నీ చేయి నీ మరమాంగానికి తగిలిందను కుంటాను" అని ప్రశ్నించారు. దానికి వారు అవునని సమాధానమివ్వగా వారు ఖుర్ఆన్ ను అక్కడ పెట్టి వజూ చేసుకురమ్మని ఆదేశించారు. (ముఅత్తా ఇమామ్ మాలిక్; బైహఖీ)

ఈ ఉల్లేఖనం కూడా ప్రామాణికమైనది. ఇంకా చెప్పాలంటే బుఖారీ, ముస్లిం యొక్క షరతులకు సమతూలినది. ఈ ఉల్లేఖనం నుండి కూడా "ఖుర్ఆన్ ను వజూ లేకుండా తాకకూడదని" తెలుస్తుంది. అది ఎలా అంటే మనిషి తన మర్మాంగాన్ని తాకితే అతడి వజూ భంగమవుతుందా లేదా అన్న విషయంలో ఉల్లేఖనాలు పలువిధాలుగా ఉన్నాయి. కొన్ని ఉల్లేఖనాల ఆధారంగా వజూ భంగమైపోతుందని తెలుస్తుంది మరికొన్నిటి ద్వారా భంగము కాదని అర్థమవుతుంది. హజ్రత్ సాద్ రజియల్లాహు అన్హు గారు కూడా మర్మాంగాన్ని తాకితే వజూ భంగమవుతుందని భావించేవారు. అందుకోసమే వారు హజ్రత్ ముస్అబ్ బిన్ సాద్ రహ్మతుల్లాహి అలైహ్ వారి చేయి వారి మర్మాంగానికి అంటుకోగా వారి వజూ

భంగమైపోయిందని, వజూ లేనిదే ఖుర్ఆన్‌ను తాకరాదని ముందు వజూ చేసుకొని రమ్మని ఆదేశించారు.

అలాగే హజ్రత్ ఉమర్ రజియల్లాహు అన్‌హు వారు ఇస్లామ్ స్వీకరించిన సంఘటన నుండి కూడా ఖుర్ఆన్ ను వజూ తోనే తాకాలని తెలుస్తోంది. స్వయంగా హజ్రత్ ఉమర్, హజ్రత్ ఇబ్నె అబ్బాస్ మరియు హజ్రత్ అనస్ రజియల్లాహు అన్‌హుమ్‌లు ఈ సంఘటనను ఉటంకించారు. దాని సారాంశము ఏమిటంటే కాఫిర్ల ప్రేరణతో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారిని నఊజుబిల్లాహ్ చంపేయాలని కత్తి చేతపట్టి బయలుదేరిన వారికి, మధ్యలో వారి సొంత అక్కబావలు ఇస్లాం స్వీకరించారని తెలిసి వారి పనిపట్టాలని వారింటికి వస్తారు. అదే సమయంలో ఖుర్ఆన్ నేర్చుకుంటున్న వారి అక్కబావలపై ఆగ్రహావేశాలతో విరుచుకుపడతారు. అక్క రక్తము కంట చూసి వారి ఆగ్రహము అదుపులోకి రాగా వారు పఠిస్తున్న ఖుర్ఆన్ ను వారి నుండి తీసుకుని చదవాలని అనుకుంటారు. కాని "నువ్వు అపరిశుద్ధుడివి. నీవు గుసుల్, వజూ చేయవు. అపరిశుద్ధులు ఖుర్ఆన్‌ను తాకలేరు." అంటూ వారి అక్క వారి చేతికి ఖుర్ఆన్ లిఖించబడి ఉన్న పత్రాలను ఇవ్వడానికి నిరాకరిస్తారు. గత్యంతరము లేక వారు గుసుల్ చేసి ఆ పత్రాలను తీసుకుని చదివి ఇస్లాం స్వీకరిస్తారు.

ఈ ఉల్లేఖనము నుండి కూడా ఖుర్ఆన్ ను వజూతో మాత్రమే తాకాలని తెలుస్తోంది.

కాబట్టి దివ్య ఖుర్ఆన్, హదీస్, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి శిష్యుల ఆచరణ యొక్క వెలుగులో నమాజు ఆచరించడానికి ఎలాగైతే వజూ అనివార్యమో అలాగే దివ్య ఖుర్ఆన్ ను ముట్టుకోడానికి కూడా వజూ అనివార్యమని స్పష్టమవుతోంది. వల్లాహు తఆలా ఆలము బిస్సవాబ్.

గౌరవనీయులైన పాఠకులారా !

మీ వద్దకు క్రమం తప్పకుండా పైగామ్ ఎ హిదాయత్ మాసపత్రిక పంపబడుతోంది. 85 శాతం మంది బకాయిలు చెల్లించ వలసియున్నది. కాబట్టి వాటిని చెల్లించవలసిందిగా మనవి చేసుకుం టున్నాము. మీ మెంబర్‌షిప్ వివరాలు కవర్ పై అతికించిన మీ అడ్రస్ పై లైన్‌లో ఉంటాయి. మొదటి లైన్‌లో మీరు ఎప్పటి వరకు డబ్బులు చెల్లించారు, ఆ తరువాత మీ మెంబర్‌షిప్ నెంబర్, ఆ తరువాత మీ పూర్తి అడ్రస్ ఉంటుంది. దయచేసి మీరు గనక బకాయి చెల్లించాల్సి ఉంటే వెంటనే మా అడ్రస్‌కు మనిఆడర్ లేదా మా బ్యాంక్ అకౌంట్‌లో డిపాజిట్ చేయగలరు. అలాగే ఎం.వో ద్వారా చందా పంపే పాఠకులు తమ ఇంటి నెంబరు, పోస్టాఫీసు పిన్‌కోడ్ నెంబరు తదితర పూర్తి వివరాలు తమ చిరునామాలో తెలియపరచ వలెను. అలాగే మాకు చందా అందిన వెంటనే మీరిచ్చిన చిరునామాకు పత్రికను తప్పక పంపిస్తాము. అనుకోని కారణాల వల్ల మీకు పత్రిక అందనట్లయితే మాకు తప్పక తెలియజేయగలరు.

– పైగామ్ ఎ హిదాయత్ టీమ్

మీ సలహాలు, సందేహాలు,
ఫిర్యాదుల కొరకు సంప్రదించండి

Editor, Paigham e Hidayath,
17-1-391/2/79/A,
Khaja Bagh Colony,
Saidabad, Hyderabad - 500059.
Phone: 9030557865

ముహర్రమ్ మాసం

ప్రత్యేక వ్యాసం

షేఖ్ అబ్దుస్సలామ్

"ముహర్రముల్ హరామ్" ఇస్లామీయ క్యాలండర్ ప్రకారం మొదటి మాసం. ప్రతి సంవత్సరం ఈ మాసం వచ్చినప్పుడు ప్రవక్త జీవితంలోని అతి ముఖ్యమైన ఘట్టం గుర్తుకు వస్తుంది. అదే 'హిజ్రత్' (మక్కా నుండి మదీనాకు వలసపోవుట). హిజ్రత్ తరువాతనే ఇస్లాం ధర్మం బల పడింది. ఇతర ప్రాంతాలకు అతి వేగంగా పాకింది. ఇస్లాం దర్మాన్ని కాపాడుకొనుటకు స్వదేశాన్ని వీడిపోయే సందర్భం వచ్చినా నేను సిద్ధం అన్న విషయాన్ని గుర్తు చేస్తుంది ప్రతి సంవత్సరం ఈ ముహర్రం మాసం.

ఇస్లామీయ పన్నెండు మాసాల్లో నాలుగు మాసాలు చాలా గౌరవనీయమైనవి. (ఖుర్ఆన్ 9:36). అందులో ఒకటి ఇది కూడాను. ప్రవక్త సల్లాహు అలైహి వసల్లం ఇలా ఉపదేశించారు:

"పన్నెండు నెలలది ఒక సంవత్సరం. అందులో నాలుగు నెలలు గౌరవనీయమైనవి. మూడు క్రమంగా ఉన్నాయి. జుల్ ఖాయిద, జుల్ హిజ్జ, ముహర్రమ్. నాల్గవది జుమాదియుల్ ఆఖర్ మరియు షఅబాన్ మధ్యలోని రజబ్". (బుఖారి 3197).

పై ఆయతు మరియు హదీసు ద్వారా తెలిసిందేమిటంటే ఈ పవిత్ర మాసములో ముస్లిములు ఇతర మాసాలకంటే ఎక్కువగా పాపాలకు దూరంగా ఉండాలి. ఇస్లాం వ్యాప్తికై, దాని ప్రాభల్యానికై నిరంతరం కృషి చేయాలి. సమాజంలో అన్ని రకాల చెడుల రూపు మాపడానికి ప్రయత్నం చేయాలి. ఎల్లవేలల్లో అల్లాహ్ భయభీతి (తఖ్వా) పాటించాలి. అప్పుడే అల్లాహ్ మనతో ఉండి మన ప్రతి కార్యానికి సహాయపడతాడు.

ఈ పవిత్ర మాసము ఘనత గురించి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: **"రమజాను మాసంలోని విధి ఉపవాసాల తరువాత ఉత్తమమైన ఉపవాసాలు అల్లాహ్ మాసము ముహర్రమ్ యొక్క ఉపవాసాలు".** (ముస్లిం 1163). స్వయంగా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ మాసంలో ఉపవాసం పాటించేవారు. తమ సహచరులకు దీని గురించి ప్రోత్సహించేవారు. రుబయ్యి బిన్తె ముఅవ్విజ్ రజియల్లాహు అన్హా ఉల్లేఖనం ప్రకారం, ప్రవక్త కాలంలో సహచరులు వారి పిల్లవాళ్ళు కూడా ఈ మానంలో ఉపవాసాలుండేవారు. (బుఖారి 1960, ముస్లిం 1136). రమజాను ఉపవాసాలు విధికాక ముందు ఆషూర (ముహర్రం పదవ తేది) ఉపవాసం విధిగా ఉండింది. మరియు అదే రోజు కాబాపై క్రొత్త వస్త్రం వేయబడేది. (బుఖారి

1592). ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మదీన నగరానికి వలస వచ్చిన తరువాత యూదులు కూడా ఆషూరా రోజు ఉపవాసం పాటించడాన్ని చూసి, వారిని అడిగితే వారు చెప్పారు: 'ఈ రోజు సుదినం. ఈ దినమే అల్లాహ్ ఇస్రాయీల్ సంతతిని వారి శత్రువుల బారి నుండి విముక్తి కలిగించాడు. అందుకు హజ్రత్ మూసా అలైహిస్సలాం ఈ రోజు ఉపవాసం పాటించారు'. అప్పుడు ప్రవక్త ఇలా ప్రవచించారు: "మూసా అనుకరణ హక్కు మాకు మీ కంటే ఎక్కువ ఉంది". ఆ తరువాత ప్రవక్త ఉపవాసం పాటించారు, తమ సహచరులకు దీని ఆదేశమిచ్చారు. (బుఖారి 2004).

ఆషూరా రోజు ఉపవాసం ఘనతలో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించారు:

"ఆషూరా రోజు ఉపవాసం గురించి అడిగినప్పుడు చెప్పారు: **"అందువల్ల గత ఒక సంవత్సరపు పాపాలు మన్నించబడతాయి"**. (ముస్లిం 1162).

